01ATP02F_01ATP02F.qxd 02-02-2023 PM 11:19 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 03 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయి

- జగనన్న పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు
- మంత్రి ఉషాశ్రీ చరణ్

కుందుర్పి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వైకాపా నాయకులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మెతోపాటు మండల అధికారులు, వైకాపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు తిరుగుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకానలు వివరించారు. అక్కడ ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను అడిగి తెలుసుకుని సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ప్రజలు పలు సమస్యలను మంత్రి

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

దృష్టికి తీసుకొచ్చారు. సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ సమస్యలను తీసుకురాగా వాటినిక ఎస్టిమేట్లు వేసి తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు విజయ్‌కుమారి, మండల అభివృద్ధి అధికారి నారాయణస్వామి, సర్కిల్ ఇన్స్పెక్టర్ మండల పోలీసు ఎస్ఐ కృష్ణమూర్తి, వైకాపా మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచు శ్రీరామమూర్తి, మహేశ్వరి, సచివాలయ కన్వీనర్, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

రెండో దశ అక్కమ్మ అమ్మవారి కొండ మెట్ల నిర్మాణ పనులకు సన్నాహాలు

-ఇక రెండు దశల్లో మెట్ల నిర్మాణం పూర్తి చేస్తా - బెస్తరపల్లి జీకె కృష్ణమూర్తి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గానికే తలమానికమైన శ్రీశ్రీశ్రీ అక్కమ్మ అమ్మవారు కొండ మెట్ల రెండో దశ నిర్మాణానికి కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన బెస్తరపల్లి బికె కృష్ణమూర్తి సన్నాహాలు ప్రారంభించారు. గురువారం అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకున్న అనంతరం మొదటి దశ పనులను పరిశీలించారు. అనంతరం కాంట్రాక్టర్ బాలాజీతో రెండో దశ పనులకు సంబంధించిన పనులను ప్రారంభించాలని సూచించారు. గత సంవత్సరంలో మూడు దశలుగా అక్కమ్మ అమ్మవారి కొండపైకి మెట్లు వేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే.

రెండో దశ పనులకు పరిశీలిస్తున్న దృశ్యం

ఇందులో భాగంగానే మొదటి దశ పనులు పూర్తి కావడంతో వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే రెండో దశ పనులు ఈ వారంలోనే ప్రారంభించేందుకు సిద్ధం చేసుకున్నారు. మూడో దశతో పూర్తిగా కొండపైకి మెట్ల నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన విలేకర్లుతో తెలిపారు. నాణ్యతతో మెట్ల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. త్వరలో రెండు దశలు పూర్తి చేసి భక్తులు కాలినడకన నులువుగా కొండపైకి వెళ్లేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ కార్యదర్శి నాగరాజు యాదవ్, గోళ్ల సర్పంచు బొజ్జన్న, ఒంటిమిద్ది ఎర్రిస్వామి యాదవ్, సుబ్బారెడ్డి, బాబ్జి, శాసు తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్-2 మున్సిపాలిటీగా పుట్టపర్తి

- ఫలించిన ఎమ్మెల్యే దుద్దుకుంట ప్రయత్నం - పలువురి హర్షం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిల్ సభ్యులు

పుట్టపర్తి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి అభివృద్ధి దినదినాప్రవర్ధమానంగా సాగుతోంది. గ్రామ పంచాయతీ నుండి నగర పంచాయతీ,జిల్లా కేంద్రం, నేడు గ్రేట్ టు మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ జోవో నెంబర్ 18ని గురువారం నాడు విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న పుట్టపర్తి నగర పంచాయతీ రెండవ శ్రేణి పురపాలక సంస్థగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కమీషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వడ్డేశ్వరం ఈ మేరకు జివో విడుదల చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 31,610 మంది జనాభా కలిగిన 59.77 కిలో మీటర్ల విస్తీర్ణంలో చదరపు కిలో మీటరుకు 518 మంది జనసాంద్రతగా పుట్టపర్తి నగర పంచాయతీ ఉండేది. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం 40 వేలకుపైగా జనాభా కలిగి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా దేశవిదేశీయులు భగవాన్ సత్యసాయి బాబా భక్తులు ఆరు లక్షల మందికి పైగా ప్రతి యేటా పుట్టపర్తిని సందర్శిస్తుంటారు. ప్రస్తుతం పుట్టపర్తి నగర పంచాయతీ ఆదాయం 2021-22 సంవత్సరానికిగాను 4.47 కోట్లుగా ఉంది. 2022 జనవరి 26న నూతనంగా శ్రీ సత్యసాయి జిల్లాగా ఆవిర్భవించింది. జిల్లాకేంద్రం పుట్టపర్తి అందుకు అనుగుణంగా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంజరిగింది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను పుట్టపర్తి మున్సిపల్ కౌన్సిల్ ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్-2 మున్సిపాలిటీగా పుట్టపర్తిని ప్రకటించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమౌతోంది.

దుద్దుకుంట పావులు... అభివృద్ధికి పరుగులు - పలువురి అభినందనలు

పుట్టపర్తి అభివృద్ధిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి సర్వత్ర అన్ని వర్గాల ప్రజల నుండి అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. భగవాన్ సత్యసాయి బాబా శివైక్యం తరువాత నిస్తేజంగా ఉన్న పుట్టపర్తి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాడని పార్టీలకతీతంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా, 193 చెరువులకు నీటితో నింపే జీవో విడుదల, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైవే 342, ప్రస్తుతం గ్రేడ్-2 మున్సిపాలిటీగా పుట్టపర్తిని భావితరాల కోసం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. త్వరలో పుట్టపర్తి, కొత్తచెరువు, ఋక్కపట్నం మూడు మండలాలను కలుపుతూ, గ్రేటర్ పుట్టపర్తిగా నగర పాలక సంస్థగా తీర్చిదిద్దాలని ఆయన కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నగర పంచాయతీఛైర్మన్ ఓబుళపతి, నగర కమీషనర్, కౌన్సిల్ సభ్యులు, వైకాపా పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలసి అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

జగన్ నాయకత్వంలో సొంతింటి కల సాకారం

- రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షలమందికి పట్టాలు పంపిణీ - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ నాయకత్వంలో పేదవాడి సొంతింటి కల సాకారం అవుతోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం రుద్రం పేట పంచాయితీలో సాయంత్రం 34వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాల పండగ కొనసాగుతోందని చెప్పారు. ప్రతి పథకాన్ని పేదవాడికి లబ్ది చేకూర్చేలా అమలు చేస్తున్నామన్నారు. ఎక్కడా కులం, మతం, వర్గం చూడటం లేదని, భవిష్యత్తులో తమ పార్టీకి ఓటు వేస్తారా..? లేదా అని కూడా ఆలోచించయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రం పేట సర్పంచు పద్మావతి, ఉప సర్పంచు నరేంద్రరెడ్డి, 34వ డివిజన్ కార్పోరేటర్ రమాదేవి, నిహార్‌రెడ్డి, జడ్పిటిసి చంద్ర, వైస్ ఎంపిపి బాలాజీ, ఎంపిటిసి మహబూబ్‌బి, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ, సచివాలయాల కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్రశేఖర్, నరసింహులు, వైసీపీ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, కుళ్లాయప్ప, గోవిందరెడ్డి, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విదేశీ విద్య క్రింద రూ.50 లక్షల మేర లబ్ధి

- శ్రీసత్యసాయిజిల్లా నుండి ముగ్గురు ఎంపిక - జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన్న విదేశీ విద్యా పథకం క్రింద విదేశాల్లో విద్యను అభ్యశించే విద్యార్థులకు రూ.50 లక్షల మేర లబ్ది చేకూరనున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలియజేస్తూ ఈ నెల 3వ తేదిన విదేశీ విద్యా పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యాదీవెన నిధులను విడుదల చేసే కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన వీసి హాలు నందు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు, ఎంపి, ఎమ్మెల్యేలు, పుర ప్రముఖులు పాల్గొనడం జరుగుతుందన్నారు. శ్రీసత్యసాయి జిల్లా నుండి బిసి వర్గానికి చెందిన డి.అనిత ఇటలీ దేశంలోని ఆల్మా మ్యాటర్ స్ట్రూడియోర్మ్ యూనివర్శిటీ నుండి ఎమ్మెసి సివిల్ ఇంజనీరింగ్ చదువుటకు, ఈ బిసికి చెందిన కె.రాజశేఖర్ రెడ్డి, యుఎస్ఎ నూయార్క్ యూనివర్శిటీ నుండి కంప్యూటర్ ఇంజనీరింగ్ చదువుటకు, జి.భార్గవసాయి, యుఎస్ఎ బోష్ట విశ్వవిద్యాలయం నందు కంప్యూటర్ సైన్స్ విద్యను అభ్యశించేందుకు ఇలా ఈ ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కలెక్టర్ తెలియజేశారు. గత ప్రభుత్వంలో ఈ పథకం క్రింద ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ వర్గాలకు చెందిన వారికి రూ.15 లక్షలు, బిసి, కాపు విద్యార్థులకు రూ.10 లక్షల వరకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ అందించే వారని, ప్రస్తుతం అలా కాకుండా విద్యనభ్యశించే అర్హత గల ప్రతి విద్యార్థికి రూ.50 లక్షల వరకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. కావున జగనన్న నవరత్నాలు పథకం క్రింద విదేశీ విద్యను అభ్యశించే విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు.

పుట్టగొడుగుల్లా అక్రమ లే ఔట్లు

- చోద్యం చూస్తున్న అధికారులు - భారీగా మున్సిపల్ ఆదాయానికి గండి

టైటానిక్ హాల్ సమీపంలో అక్రమంగా వెలసిన లే ఔట్

కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో అక్రమ లే ఔట్లకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్లు విక్రయ సమయంలో టౌన్‌ప్లాన్ వారి అనుమతి పొంది ఆ తర్వాత లే ఔట్లు వేయాల్సి ఉంది. అయితే అధికారుల నిర్లక్ష్యం, చేతి వాటం వల్ల మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ లే ఔట్లు వెలుస్తున్నాయన్న ఆరోపణలు లేక పోలేదు. ప్రధానంగా భూములకు అధిక మార్కెట్ విలువ ఉన్న ప్రాంతంలో అక్రమ లే ఔట్లు పెరిగిపోతున్నా, పట్టించుకున్న నాథుడే కరువైపోయాడు. ఇందుకు ప్రదాన కారణం మున్సిపల్ అధికారుల చేతి వాటం అన్న విమర్శలు బహిరంగంగా వ్యక్తం అవుతున్నాయి. మున్సిపాలిటీ అనుమతి పొందాలంటే లే ఔట్ వేసిన భూమిలో 40 శాతం ప్రభుత్వానికి సంబంధించి అభివృద్ధి పనుల కోసం స్థలాలను కేటాయించడంతోపాటు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయడానికి పన్నులు చెల్లించి మున్సిపాలిటీలో టౌన్‌ప్లాన్ అధికారులతో అనుమతి పొందాల్సి ఉంది. అనుమతి పొందిన వారికి మాత్రమే బ్యాంకు రుణాలు మంజూరు అవుతాయి. అయితే కదిరి పట్టణంలోని టైటానిక్ ఫంక్షన్‌హాల్ సీమపంలో సర్వే నెంబర్ 325, 327, రాయచోటి రోడ్డులో లవమ్మకొండ సమీపంలో, ఎన్జీటి కాలనీలో పెద్ద ఎత్తున అక్రమ లే ఔట్లు వేసిన అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కదిరిలో ట్రాఫిక్ పెరగడంతోపాటు ప్రమాదాలు నివారించడానికి స్థానిక ఎమ్మెల్యే సిద్దారెడ్డి పట్టుదల, కృషితో కదిరి బైపాస్ రోడ్డు మంజూరు అయి నిర్మాణం పనులు కూడా యుద్ధ ప్రాతిపాదికన కొనసాగుతున్నాయి. బైపాస్ రోడ్డుకు ఇరువైపులా సమీప ప్రాంతాల్లో ప్రభుత్వ భూములలో, ప్రైవేట్ భూముల్లో పెద్ద ఎత్తున అక్రమ లే ఔట్లు వెలిశాయి. మున్సిపాలిటీలో మొత్తంగా 60, 70కి పైగా అక్రమ లే ఔట్లు వేసినట్లు సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ లే ఔట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

అక్రమ లే ఔట్లపై చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ చైర్మన్ శ్రీహరిబాబు

కదిరి మున్సిపాలిటీలో ఎవరైనా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేసిన అక్రమ లే ఔట్లలో ప్రజలు ప్లాట్లను విక్రయించ వద్దని వాటికి బ్యాంకు రుణాలు కూడా మంజూరు కాకపోవడంతోపాటు మున్సిపల్ అనుమతి కూడా ఇవ్వమన్నారు. ఇప్పటికే తమ దృష్టికి వచ్చిన లే ఔట్లపై తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు.

ఉమ్మడి జిల్లా విద్యాశాఖ పాలన గాలికి...!

- ఇన్‌చార్జ్ డీఈవోలతనే నెట్టుకోస్తున్న వైనం - సక్రమంగా అమలు కాని విద్యాశాఖ పథకాలు
- సమగ్రశిక్షలో కూడా అదే పరిస్థితి - త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ రాక

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

గత కొన్ని నెలలుగా విద్యాశాఖ పాలనను గాలికి వదిలేశారు. రెగ్యులర్ డీఈవోలు లేకపోవడంతో ఇన్‌చార్జ్ డీఈవోలతోనే పాలనను నెట్టుకోస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టరే రెగ్యులర్ డీఈవోను నియామించాలని పలు మార్లు రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు కోరినప్పటికీ ఇంత వరకు నియామించకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ డీఈవోగా ఏడి క్రిష్ణయ్యను నియామించారు. ఇప్పటికే ఆయప ఏడి-1, ఏడి-2 విధులను నిర్వర్తిస్తున్నారు. అంతే కాకుండా అనంతపురం డీవైఈవో (ఎఫ్ఏసీ)గా హిందూపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మప్రియ, గుత్తి డీవైఈవో (ఎఫ్ఏసీ)గా కర్నూల్ జిల్లాకు చెందిన శంకర ప్రసాద్ కొనసాగుతున్నారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవోగా ధర్మవరం డీవైఈవో మీనాక్షి కొనసాగుతుంది. అదే విధంగా ఖాళీగా ఉన్న మండలాలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగించారు. దీంతో డీఈవోలు, డీవైఈవోలు, ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా ఉన్న హెచ్ఎంలు ఇటు రెగ్యులర్ పోస్టులకు, అటు ఇన్‌చార్జ్ పోస్టులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారు. విద్యాశాఖ పాలనపై ఏమాత్రం అవగాహన లేని ఏడీలకు ఇన్‌చార్జ్ డీఈవోలుగా బాధ్యతలు అప్పగించడంతో అడ్మినిస్ట్రేషన్‌ను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని పలు ఉపాధ్యాయ సంఘాలు వాపోతున్నాయి. అదే విధంగా పాఠశాలల్లో అమలు అవుతున్న విద్యాశాఖ పథకాలపై, ఏ పని ఎవ్వరితో చేయించుకోవాలన్నది కూడా తెలియకపోవడంతో విద్యాశాఖ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని పలువురు విద్యార్థుల సంఘాల నాయకులు వాపోతున్నారు. ఇటీవల శ్రీ సత్యసాయి జిల్లాకు రెగ్యులర్ డీఈవోను నియామించాలని పలు మార్లు కలెక్టర్ వీసీలో విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరడమే ఇందుకు నిదర్శనం.

సమగ్రశిక్షలో కూడా అదే పరిస్థితి :

ఇటీవల ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం పోస్టులను కొత్తగా ఏర్పాటు అయిన శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష కార్యాలయానికి దాదాపు సగం పోస్టులను కేటాయించింది. అయితే అనంతపురం జిల్లాకు ఇద్దరు సెక్టోరియల్స్, శ్రీ సత్యసాయి జిల్లాకు అలెస్కో, ఐఈడీ, ప్లానింగ్, సిఎంవో నాలుగు సెక్టోరియల్ పోస్టులను కేటాయించారు. పాత జిల్లాలో ఎక్కువ మంది సెక్టోరియల్స్ లేకపోవడంతో అసిస్టెంట్ సెక్టోరియల్సే సంబంధిత పనులను చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక కొత్త జిల్లాలో కూడా ప్రస్తుతం ఐఈడీ, అసిస్టెంట్ ఐఈడీ, ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టులు నేటికి భర్తీ కాలేదు. ప్లానింగ్ పోస్టుని నోటిఫికేషన్‌లో చూపకపోగా...ఐఈడీ, అసిస్టెంట్ ఐఈడీ పోస్టులను నోటిఫికేషన్‌లో చూపించినప్పటికీ అర్హత లేని అభ్యర్థులు లేరనే కారణంతో ఆ పోస్టుల భర్తీ చేయకుండా గాలికి వదిలేశారు. మొదట ఖాళీ పోస్టు భర్తీకి విడుదల అయిన నోటిఫికేషన్ నిబంధనల ప్రకారంగా లేకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ నోటిఫికేషన్‌ని రద్దు చేయడం జరిగింది. మనబడి నాడు-నేడు రెండో విడత పనులు కూడా నత్తనడకగా జరుగుతున్నాయి. ఈ పనులకు సంబంధించిన బడ్జెట్ ఖర్చు పేపర్లకే పరిమితం అయింది. క్షేత్రస్థాయిలో మాత్రం ఖర్చు చేసిన దానికి సమానంగా పనులు జరగలేదని సాక్షాత్తు పలువురు హెచ్ఎంలే చెబుతుండటం గమనార్హం. ఇతర విద్యాశాఖ పథకాలది కూడా అదే పరిస్థితి ఉన్నట్లు సమాచారం. దీనిని బట్టి చూస్తే కొత్త జిల్లాలో విద్యాశాఖ-సమగ్రశిక్ష పాలన ఏంత అధ్వాన్నందగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్కడ డీపీసీగా, ఏపీసీగా ఇన్‌చార్జ్ డీఈవో కొనసాగుతుండటమే ఇందుకు కారణం. అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కెజిబివిల్లో వరుస ఘటనలు చోటు చేసుకున్నాయి. అధికారులకు మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులిపేసుకున్నారు. జెసిడిఓ కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేయడంతోనే ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆమెపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఆర్జేడీ/డిఈఓ విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఆయన బదిలీ కావడంతో ఆ ఫైల్ గురించి పట్టించుకున్న నాథుడే లేడు. ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులకు ఇన్‌చార్జ్‌లను తొలగించి పూర్తి స్థాయిలో అధికారులను నియామించాలని ముఖ్యమంత్రి ఆయా శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాలు త్వరగా అమలు అయితే ఉమ్మడి జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష పాలన గాడినపడే అవకాశం వుంది. అయితే ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేసి చూడాల్సిందే.

త్వరలో విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రాకః

జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు వస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి కూడా గురువారం శ్రీ సత్యసాయి జిల్లాకు వస్తున్నట్లు తెలిసింది. విద్యాశాఖ అధికారులు కూడా ఆంధ్ర-కర్ణాటక శివారు మండలాల్లో విస్తృతంగా పర్యటించి పాఠశాలలను తనిఖీలు చేస్తున్నారు. టీచర్లను, హెచ్ఎంలను, ఎంఈవోలను అలెర్ట్ చేస్తున్నారు. అయితే ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఉమ్మడి జిల్లాకు రాకతో విద్యాశాఖ-సమగ్రశిక్ష పాలన గాడిలో పడుతుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

జగన్ పోవాలి.... బాబు రావాలి

- వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుల బతుకుల ఛీద్రం - ప్రజలను మోసం చేయడమే వైసీపీ అజెండా - ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త,

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో కుదేలైందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని... జగన్ పోవాలని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురు మాల పంచాయితీలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసు కుని ప్రజా సమస్యలతో కూడిన కరపత్రాలను పంచుతూ జగన్‌రెడ్డి పాలన బాగుందా... చంద్రబాబు నాయుడు పాలన బాగుందా.. అని అడిగి తెలుసుకుని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యవసరాల ధరల పెరుగుదల గురిం చి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునా థరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు పేరుతో నిత్యావసర ధరలను ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా ఆకాశాన్ని అంటేలా దరలను పెంచారన్నారు. రాష్ట్రంలో సామాన్యులు బతకలేని దుస్థితి తలెత్తిందన్నారు. ఇలాంటి ప్రభుత్వం వలన రాష్ట్రం అభివృద్ధిలో 30ఏళ్ళు వెనకబడిందని తెలిపారు. ప్రజలను దగా చేసి మోసం చేయడమే వైసీపీ ప్రభుత్వం అజెండాగా పెట్టు కుందన్నారు. ఒక్క చాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా ఈ మూడున్నరేళ్ళలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. టీడీపీ అధ్యక్షులు చంద్ర బాబునాయుడుకు రాష్ట్రంలో వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికా రాన్ని అడ్డుపెట్టుకొని చీకటి జీఓలు తీసుకొచ్చి రాష్ట్రంలో అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంద న్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ మైలేశంకర, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, దొన్నికోట కేశవరెడ్డి, గోరేసాహెబ్, పద్మనాభరెడ్డి చిన్నబాషా, గంగన్న, బాబు, శంకర, త్రిమూర్తి, ప్రభాకర, ఈశ్వరయ్య, నాగరాజు, నిజాం వలి, పుట్లరవి, బుట్టినా గభూషణంనాయుడు, ప్రసాద్‌రెడ్డి, మంజునాథరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కురుమాలలో పల్లెకు స్వాగతం పలుకుతున్న మహిళలు

7న లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న జి 20 సమ్మేట్ ఉన్నతాధికారులు

ఆలయాన్ని సందర్శిస్తున్న కర్నాటక అధికారులు

లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గ, వీరభద్రస్వామి దేవాలయాన్ని ఈ నెల 7వతేదీన జి 20స మ్మేట్ ఉన్నతాధికారులు సందర్శించనున్నారు. ప్రపం చ వ్యాప్తంగా 20 దేశాల నుండి వస్తున్న ఆయా దేశాల ఉన్నతాధికారులు ఆలయ సందర్శన నేపథ్యంలో కర్నాటక ఇంటెలిజెన్సీ డిఎస్‌పి కుమార్, రాష్ట్ర రెవెన్యూశాఖ ఏపి అశ్విన్‌లు లేపాక్షి ఆలయ పరిసరాలను ఆలయాన్ని సందర్శించారు. దేశ విదేశాల నుండి వస్తున్న ఉన్నతాధికారులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా వారు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో తైలవర్ణచిత్రాలు, శిల్పాల ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఆలయంలోని ప్రధాన సన్నివేశాలను వారు పరిశీలించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. జి 20 డెలిగేట్లు ఆలయ సందర్శన ఒక ప్రత్యేకతను సంతరించుకునే విధంగా వారు పతకాన్ని రూపొందిస్తున్నారు. లేపాక్షిలో వారు పొందిన అనుభూతులను తమ దేశాల్లో ప్రముఖంగా ప్రచారం చేసే విధంగా వారి మనసులను ఆకట్టుకునేందుకు కర్నాటక టూరిజం, రెవెన్యూ, పోలీసుశాఖలు చక్కటి వ్యూహాన్ని రూపొందిస్తున్నాయి. దేశ విదేశాల నుండి వస్తున్న ప్రభుత్వ ఉన్నతాధికారులకు లేపాక్షి ఆలయంపై చక్కటి అభిప్రాయం కలిగే విధంగా కర్నాటక అధికారులు కృషి చేస్తున్నారు. వారి వెంట ఇన్‌చార్జ్ డిఎస్‌పి యశ్వంత్, సిఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ మునీర్‌అహమ్మద్, వున్నారు.

అతివేగంతో శాతవాహన ఇస్పాత్ వాహనాలు.. బిక్కుబిక్కుమంటున్న గ్రామస్తులు

ఆగిపోయిన టిప్పర్‌ను మరో టిప్పర్‌తో కదిలిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 2 ప్రభాత వార్త : మండల కేంద్రానికి అతి సమీపంలోగల శాతవాహన ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారానికి ప్రతిరోజూ టిప్పర్లు కర్ణాటక నుంచి మైన్స్ తీసుకొని వస్తున్నాయి. ఈ టిప్పర్లు అతివేగంతో రావడం వల్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, పోలీస్‌స్టేషన్ మలుపుల వద్ద మూడు దారులు కలిసే చౌరస్తాలు ప్రమాదం పొంది ఉందని, వాహనాల వేగం తగ్గించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాహనాలు పోటీపడి అతి ఉత్సాహంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వీటిపై తనిఖీలు నిర్వహించే అధజకారుల చుట్టపు చూపుతో రావడంతో వాహనాలకు అతివేగం, అతిగా బరువు, లాంటి తనిఖీలు చేసి అదుపు చేయాలని స్థానికులు కోరారు. ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నామన్నారు. అంతే కాకుండా టిప్పర్లు అధికం కావడం వల్ల పాదచారులకు, ద్విచక్ర వాహణ దారులకు అసౌకర్యం కలిగి కొన్ని టిప్పర్లు సెల్ప్ పని చేయక అర్థాంతరంగా ప్రధాన రహదారిపై ఆగిపోవడం వల్ల మరో టిప్పర్ వచ్చే వరకు ఆ టిప్పర్ రహదారిపై అలాగే ఉంటుందని, మరో టిప్పర్ ద్వారా కదిలిస్తే కానీ టిప్పర్లు కదలడం లేదన్నారు. ఇలాంటి సమయాల్లోప్రజలు ఇబ్బందుల పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ట్రాఫిక్ నిబంధనల మేరకు రహదారిపై టిప్పర్లు తిరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం - డాక్టర్ వేణుకార్తికేయ

చిన్నారులను పరీక్షిస్తున్న వైద్యులు

శెట్టూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోక పోవ టం వల్ల చిన్నారులకు బాలింతలకు గర్భవతుల కు అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని డాక్టర్ వేణుకార్తికేయ పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వైద్యులు వేణుకార్తికేయ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆశా కార్యకర్తలకు పోషకాహార లోపాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దారు పవన్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా బాలబాలికలకు గర్భవతులకు బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహార లోపం అధికంగాకనిపిస్తుంది. దీని వల్ల మానసిక శారీరక సమస్యల తోపాటు రక్తహీనత లోపం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం పోషకాహారాన్ని ఉచితంగా అందించే కార్యక్రమాలను చేపడుతున్నాయి. ప్రతియేటా సెప్టెంబర్ 1వ తేది నుంచి 30వ తేది వరకు పౌష్టికాహారం మాసోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

కారు ఢీకొనడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలు

కొత్తచెరువు, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొడపగాని పల్లి గ్రామంలో గురువారం గ్రామ సచివాలయం ఎదురుగా 1వ తరగతి చదువుతున్న స్కూల్ విద్యార్థిని మిద్ది పల్లవిని కారు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు, స్థానికులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న పల్లవి (6) స్కూల్ వదిలిన పిమ్మట ఇంటికి రావడానికి రోడ్డుదాటుతుండగా, కొత్తచెరువునుండి ధర్మవరంవైపు వెళుతున్న కారు బలంగాఢీకొంది. దీంతో ఆవిద్యార్థిని ముఖం,తల,కాళ్ళకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిని శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన చికిత్సల కోసం అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్ళినట్లు బంధువులు తెలియజేశారు.

హనుమంతప్ప మృతదేహానికి నివాళులు అర్పించిన టీడీపీనేతలు

నివాళులు అర్పిస్తున్న టీడీపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దండా ఏకాంత్ తండ్రి దండా హనుమంతప్ప (75) స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న టిడిపి యువ న ఏత డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ చౌళంమల్లికార్జున, పాపంపల్లి రామాంజినేయులు హనుమంతప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరితోపాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, నరసాపురం మురళీ, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, ఆర్‌కె వెంకటేషులు, చంద్రమోహన్, యర్రంపల్లిసత్తి, గరికపాటి కిషోర్, రాజేష్, భీమలింగ, రవి, దాసరి గోపి, బుజ్జి, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ పార్లమెంట్ అధ్యక్షులు లక్ష్మణ్, తుమాటి అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేను పక్కా లోకల్.. వ్యాపారాలు పక్కా లీగల్

- ఎమ్మెల్యే కాకముందు మీ ఆస్తులు, ప్రస్తుత మీ ఆస్తులు ఎన్ని..? - పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణపై తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఫైర్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

పెనుకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : నేను పక్కా లోకల్ నా వ్యాపారాలు పక్కా లీగల్ అంటూ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణపై మండి పడ్డారు. గురువారం పట్టణంలోని సవిత కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిగి మండలంలో బుధవారం ఎమ్మెల్యే మాట్లాడిన తీరును చూస్తుంటే 2024లో శంకర్ నారాయణకు టికెట్ రాదు అనే భయంతో చంద్రబాబునాయుడు, లోకేష్‌ల మీద, నావ్యాపారాలమీద మైండ్‌దొబ్బి మాట్లాడుతున్నావా అంటూ ప్రశ్నించారు. మా నాయకుల మీద నా వ్యాపారాలు మీద మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. నా వ్యాపారాలు కొత్తగా వచ్చినవి కాదు, 20 సంవత్సరాలుగా వ్యాపారాలు చేస్తున్నా, ఏ రోజు ఒక్క అవినీతి మరక లేకుండా చేస్తున్నా కాబట్టే ఇన్ని రోజులు చేయగలుగుతున్నా అని చెప్పారు. మీరు ఎమ్మెల్యే కాక ముందు నీ ఆస్తులు ఏమున్నాయి, ఇప్పుడు ఎన్ని.. నీకు ఎక్కడ నుంచి వచ్చాయి శంకర్ నారాయణ అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. నోరు అదుపులోపెట్టుకుని మ ఆట్లాడు నీ కుటుంబానికి రాజకీయ బిక్ష పెట్టింది తెలుగు దేశం పార్టీనే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాజీ ఎంపిపి నరసింహులు, నల్లూరు మాజీ సర్పంచు గోపాల్, త్రివేంద్ర నాయుడు మావుటూరు గోపాల్, కౌన్సిలర్ గీతా హనుమంతు, వాసుదేవరెడ్డి, మంజు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

27లోగా రెన్యూవల్ చేసుకోండి

అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

ఈ నెల 27వ తేదిలోగా బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకోవచ్చని బ్యాంకు మేనేజర్ సింగిల్ విండో అధ్యక్షులు జయరామప్ప , సూపర్‌వైజర్ బోజన్న తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో రుణాలు పొంది రెవెన్యూవల్ చేసుకోక మిగిలిన రైతులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా నూతన జిల్లా ఏర్పడింది కావున రైతులు తమకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, 1బి, బ్యాంకు పుస్తకాన్ని అప్పగించాలన్నారు.

వేరుశెనగ పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

వేరుశెనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తల దృశ్యాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాత వార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు, మోపిడి గ్రామాల్లో పలువురు రైతులు సాగుచేసిన అమరావతి, ధరణి రకం వేరుశెనగ పంటను గురువారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. అనంతపురం రేకులకుంట వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు అశోక్, దుర్గాప్రసాద్, కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త రాజేష్, నంద్యాల నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ మోహన్‌దాస్, బి.యం. రాయ్‌లతో కూడిన బృందం స్థానిక ఏడీఏ పద్మజ, ఏఓ శశికళతోపాటు ఆయా గ్రామాలకు చేరుకొని పంటలను పరిశీలించింది. ఆయా గ్రామాలకు చెందిన రైతులు నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న విత్తనాలతో పంట సాగు చేయగా పూత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో శాస్త్రవేత్తలు పంటను పరిశీలించి రైతులు రాంబాబు, నారాయణప్ప, ధనుంజయలకు పలు సూచనలు చేశారు. పంటలో అంతర్గత సేద్యంపై దృష్టిపెట్టాలని, పొలంగట్లపై పిచ్చిమొక్కలు, వయ్యారిభామ పెరుగకుండా చూసుకోవాలని, విచక్షణా రహితంగా పురుగుల మందులు, ఎరువులు వినియోగించవద్దని, పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పురాతన నాణెములు, వివిధ దేశాల కరెన్సీ నోట్లు..!

-జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉచిత ప్రదర్శనకు విశేష స్పందన

విద్యార్థులకు నాణెములు, కరెన్సీనోట్ల గురించి వివరిస్తున్న సేకరణకర్త, తెలుగు స్కూల్ అసిస్టెంట్ బత్తల నాగభూషణం

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త : పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పురాతన నాణెములు, వివిధ దేశాల కరెన్సీ నోట్ల ఉచిత ప్రదర్శన అందరినీ ఆకట్టుకొంది. పాఠశాలలో తెలుగు స్కూల్ అసిసెంట్‌గా పనిచేస్తున్న సేకరణకర్త బత్తల నాగభూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ప్రదర్శన శిబిరాన్ని ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాజేశ్వరి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప పాల్గొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఉచిత ప్రదర్శనను వేలాది మంది విద్యార్థులు, ప్రజలు సందర్శించారు. ఈ సందర్భంగా సేకరణకర్త బత్తల నాగభూషణం విలేఖరులతో మాట్లాడుతూ తాను 4వ తరగతి చదువుకొంటున్న నాటి నుండి నాణెములు, కరెన్సీ నోట్లను సేకరించడం ప్రారంభించానన్నారు. ప్రస్తుతం తనవద్ద క్రీస్తుపూర్వం 300 సంవత్సరం మగద సామ్రాజ్యం నాటి నాణెముల మొదలు నేడు అజాదీకా అమృత్ మహోత్సవం వరకు చాలామణిలోవున్న నాణెములు, కరెన్సీ నోట్లు ఉన్నాయన్నారు. దేశాన్ని పాలించిన బహుమనీ సుల్తానులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, ఛత్రపతి శివాజీ, మోగల్ చక్రవర్తులు, చాళుక్యులు, రాజరాజచోళులు హైదరాబాద్, గోల్కొండ నవాబులు, పోర్చుగీసు, బ్రిటీష్ పాలకులు, సాతంత్ర్యం అనంతరం చలామణి అయిన అన్ని రకాల నాణెములు, కరెన్సీ నోట్లు ఉన్నాయన్నారు. అల్బాబెటికల్ ఆర్డర్ ప్రకారం అమెరికా మోదలు, జింబాబ్వే వరకు దాదాపు 175 దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లను కూడా ప్రదర్శనకు ఉంచడం జరిగిందన్నారు. నాణెములు, కరెన్సీ నోట్ల సేకరణను కొనసాగిస్తూ వాటి గూర్చి భవిశత్తు తరాల వారికి కూడా తెలియజేయాలన్నదే తన సంకల్పమని బత్తల నాగభూషణం వివరించారు.

ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న విద్యార్థుల దృశ్యాలు

పైసలు ఇవ్వనిదే పనులు చేయడు

-మడ్డిపల్లి డిజిటల్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు

ఎంపిడిఓకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పైసలు ఇవ్వనిదే పనులు చేయడంలేదని మడ్డిపల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్‌పై చాలవేముల గ్రామానికి చెందిన దత్తేశ్వర్‌రెడ్డి ఎంపిడిఓ యోగానంద రెడ్డికి ఫిర్యాదు చేశారు. తనకు వివాహమై 5 సంవత్సరాలు అయినా బియ్యం కార్డు మంజూరుకు దరఖాస్తు చేయడానికి ముప్పుతిప్పలు పెడుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

విద్య, వైద్య సదుపాయాలపై సమావేశం

పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సమావేశమైన దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం సస్తిరభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి విద్య, వైద్య నదుపాయాలు, మండలంలోని ప్రగతి గురించి వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, హెల్త్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ యోగానందరెడ్డి, తహశీల్దార్ సుమతి, మెడికల్ ఆఫీసర్, ఇఓఆర్‌డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎఎస్ఓ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో బైకుకు నిప్పు

కాలిపోయిన మోటర్‌సైకిల్

పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మద్యం మత్తులో ఓ వ్యక్తి తన బైకుకు తానే నిప్పుపెట్టుకున్న సంఘటన మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ అనే వ్యక్తి మద్యం మత్తులో తన బైకుపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో వాహనం మొత్తం కాలిపోయింది. దీనిపై పోలీసులు లక్ష్మినారాయణను విచారణ చేపట్టగా మద్యం మత్తులో తానే బైకుపు నిప్పుపెట్టినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.

లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్లు పంపిణీ

యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృదా ధ్రశమంలో గురువారం పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ముల్లా సయ్యద్‌వలి తల్లి ముల్లా మహబూబి ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు లీలావతి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, సయ్యద్‌వలి, గౌసియాబీ, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సాయినాథుని పల్లకిసేవ

యల్లనూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

లక్ష్మీనరసప్పను వైసిపి పార్టీ నుండి బహిష్కరిస్తున్న ప్రకటనను ఖండిస్తున్నాం

-జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రమణయాదవ్



పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పుట్టపర్తి జిల్లా గోరంట్ల మండలం వెంకటరమణపల్లి మాజీ సర్పంచు, అఖిలభారతీయ యాదవ మహాసభ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్పను వైసిపి పార్టీ నుండి బహిష్కరణ చేస్తున్నట్లు చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రమణయాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీనరసప్ప పార్టీ పట్ల ఎటువంటి వ్యతిరేక కార్యకలాపాలు చేశారో తెలియచెప్పకుండా బహిష్కరణకు వైసిపి పూనుకుందన్నారు. యాదవ సమాజాభివృద్ధికి, బిసి చైతన్య కార్యక్రమాల్లో పాల్గొనడమేనా లక్ష్మీనరసప్ప చెసిన వైకాపా పార్టీ వ్యతిరేక చర్యా అన్నారు. పుట్టపర్తి వచ్చిన యాదవ నాయకుడు బోడె రామచంద్రయ్యను కలవడమేనా లక్ష్మీనరసప్ప చేసిన తప్పా అన్నారు. యాదవ నాయకులను యాదవులు కలవడం నేరమా అని ప్రశ్నించారు. పుంగనూరు బోడె రామచంద్రయ్యయాదవ్‌పై దాడి చేసి పార్టీ పట్ల యాదవుల వ్యతిరేకతను తెచ్చిపెట్టిన పెద్దిరెడ్డిపై చర్య తీసుకునే సత్తా మీ పార్టీ నాయకత్వానికి వుందా అన్నారు. మీ పార్టీ సభ్యులుగా వుంటూ యాదవ సంఘాలు, బిసి సంఘాల్లో పనిచేస్తున్న మా వారిని అందరిని బహిష్కరించ గలరా అట్టి బహిష్కరణలను బిసి సంక్షేమ సంఘం, యాదవ సంఘాలు స్వాగతిస్తామన్నారు. యాదవులపై, బిసిలపై వైసిపి చేస్తున్న ఆత్మగౌరవంపై దాడులకు తగు ప్రాయశ్చిత్తం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, రవియాదవ్, విశ్వనాథ్‌యాదవ్, ఇతర బిసి, యాదవ సోదరులు పాల్గొన్నారు.

నిఖా రోజే పరలోకానికి

నల్లచెరువు, ఫిబ్రవరి02, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఫక్రుద్దీన్ కుమార్తె షాహిదా (37) మూడు రోజుల క్రితం మంగళవారం మనస్థాపానికి గురై విషద్రావకం సేవించడం జరిగింది. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించడంతో అక్కడి చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందడం జరిగిందని కుటుంభ సభ్యులు తెలిపారు. మృతురాలికి గురువారమే నిఖా జరగవలసి ఉండటంతో పెళ్ళింట విషాదం చేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు, బందువులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీలోని మదనపల్లి రోడ్డు వద్ద ఉన్న నానాదర్గ, ఎంఎస్ లాడ్జి ప్రాంతంలో గురువారం రూ.3 కోట్లతో నిర్మిస్తున్న మేజర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి భూమి పూజ నిర్వహజంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కదిరి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌఐకర్యాలు కల్పించామన్నారు. వర్షాకాలంలో అధిక శాతం వర్షాలు కురిసే సమయంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటికి ఈ నానా దర్గ, ఎంఎస్ లాడ్జిల వద్ద ఇళ్లు ముంపుకు గురికావడం జరుగుతోందన్నారు. అలాంటి పరిస్థితి నుంచి విముక్తి కలిగించేందుకు ఈ మేజర్ బ్రిడ్జిలను యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డులో సమస్యలను పరిష్కరించండి

కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జనసేన ఇన్‌చార్జ్ భైరవ

కదిరి టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు పరిధిలోగల వీవర్స్, పిల్లవంక, పార్థసారధి, దేవానంద్, వికలాంగుల కాలనీల్లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబుకు కదిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భైరవ మాట్లాడుతూ.. రోడ్లు, కాలువలు వీధులలో నిర్మాణాలు చేపట్టాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, పాముల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కమిషనర్‌కు వివరించారు. ఈమె వెంట జనసేన పార్టీ నాయకులు లక్ష్మణ, కొడతల రాజేంద్ర ప్రసాద్, లీగల్ సెల్ రవీంద్ర, రాజేంద్ర ప్రసాద్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

కదిరి టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక ఇక్రా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కరాటే మాస్టర్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు కరాటే బెల్టు ఎగ్జామినేషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఇ క్రా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నాసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ఆరంజ్, ఎల్లో, బ్లూ, గ్రీన్‌బెల్టుతోపాటు ప్రశంసా ప్రతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే ప్యాకల్టీస్ మహ్మద్ రఫి, రియాజ్‌లతోపాటు కరాటా మాస్టర్ అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ బుకింగ్ 20లోగా పూర్తి చేయాలి

తలుపుల, ఫిబ్రవరి02, ప్రభాతవార్త

ఓబుళరెడ్డిపల్లిలో వరిపాలాన్ని పరిశీలిస్తున్న ఎ.డి.ఎ సత్యనారాయణ

ఈ క్రాఫ్ బుకింగ్ ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని,అదే విదంగా పి,ఎం కిసాన్ ఈకెవైసీని నిర్దిష్ట సమయం లోపల పూర్తి చేయాలని అధికారులును ఆదేశించారు. గురువారం మండల పరిదిలోని ఓబుళరెడ్డిపల్లి గ్రామంలో వరి పొలాలను, నూతనంగా నిర్మిస్తున్న రైతుభరోసా కేంద్రం యొక్క పనులను పరిశీలించారు. వేపమాని పేట గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు.రైతుభరోసా కేంద్రంలోని కియోస్క్ పనితీరును, కార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ,డి,ఎతో పాటు వ్యవసాయ శా

బడ్జెట్‌లో ఏపికి ద్రోహం చేసిన కేంద్రం

- సామాన్యుల బడ్జెట్‌కాదు సంపన్నుల బడ్జెట్ - బడ్జెట్‌లో ప్రత్యేక హోదా విభజన హామీల ఊసేలేదు
- ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన సిపిఐ నాయకులు - జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏపికి తీరని ద్రోహం చేశారని ప్రత్యేక హోదా విభజన హామీల ఊసే లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్‌పై మండి పడ్డారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ గురువారం సీపీఐ నాయకులు జిల్లా కేంద్రంలోని సప్తగిరి సర్కిల్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మతోపాటు ప్లకార్డులు సైతం దగ్ధం చేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొంటున్న పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు పరనిశ్రమ ప్రస్తావనే లేకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 9 సంవత్సరాలుగా అధజకారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఏపికి ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందని ఆనాటి నుంచి ఈ నాటి వరకు ప్రత్యేక హోదా విభ జన హామీల అమలు కోసం సిపిఐ పోరాడుతూనే ఉందని గుర్తు చేశారు. సీఎం జగన్‌కు రాష్ట్రంలో 151 మంది ఎమ్మెల్యేలు, కేంద్రంలో 31 మంది ఎంపిలు ఉన్నా రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభ జన హామీలు సాధజంచడంలో హోరంగా విఫలమయ్యారని దీంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫెయిల్యూర్ సీఎంగా చరిత్ర సృష్టించారని ఎద్దేవా చేశారు. ఇంత జరుగుతున్నా మన రాష్ట్రం ఎంపిలు నోరు మూసుకుని ఉండటం సిగ్గు చేటన్నారు. ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్, నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, కార్యవర్గ సభ్యులు చాంద్ బాషా, బంగారు బాషా, సుందర్‌రాజు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నేతలు

అనంత చరిత్రలో ప్రభాకర్‌చౌదరి ఒక విఫల ఎక్స్ ఎమ్మెల్యే - కె.వి.రమణ

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో ఒక విచిత్ర పరిస్థితి. గతంలో టిడిపి తరపున గెలిచిన ప్రభాకర్ చౌదరి అట్టర్‌ప్లాప్ ఎమ్మెల్యేగాచిత్రలో నిలబడిపోతాడు. ఎందుకంటే తను చేసిన ఐదు సంవత్సరముల పాలన ఫలితంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో గల 50 డివిజన్లు, మూడు పంచాయితీలు తుడిచి పెట్టుకు పోయాయని కెవి.రమణ పేర్కొన్నారు. తన పరిపాలన అద్భుతంగా ఉన్నదని, ప్రజలే బుద్ధిలేని వారిని, నన్ను కోల్పోవడం వారికే నష్టమన్న ధోరణితో ముందుకు సాగుతున్నాడు. ఇది ఒక రాజకీయ విజ్ఞత కలిగిన నాయకులని లక్షణమా..? అందుకే మేమన 500 సంవత్సరముల క్రితమే ఒక మాట అన్నాడు. అల్ప బుద్ధి వానికధికారం మిచ్చిన దొడ్డవారి నెల్ల తొలగి చెప్పు తినెడి కుక్క చెరకు తీపెరుగున అని. మరొక సామెత క్కుతోక వంకర అన్నట్లు, ఇతనికి మాలాంటి సామాజిక ఉద్యమకారులు మంచి చెప్పినా దానికి వక్ర భాష్యం చెప్పి ఇతని వంగ మాగదులతో తిట్టించడం ఇతనికి పరిపాటి. అంటే సద్విమర్శను కూడా తట్టుకోలేని అనైతిక వ్యక్తిత్వం ఇతనిది. నేడు అనంతపురంలో జరుగుతున్న అభివృద్ధిని మెడ మీద తల ఉన్న ఎవరైనా హర్షించాల్సిందే. అయినా నిజాన్ని ఒప్పుకోవడానికి అతని మానసిక స్థితి కూడా బాగుండాలి. ధైర్యం ఉండాలి, అలా కాకుండా అబద్ధాలనే సత్యాలుగా మలుచుకోవడం, వాటిపై పేక మేడలను నిర్మించుకోవడమే. అందుకే ప్రభాకర్‌చౌదరి వెంటనే యండమూరి వీరేంద్రనాథ్ రచించిన విజయసోపానం పుస్తకం చదవాలి. ప్రభాకర్‌చౌదరి ఒక స్థిరత్వం లేని మనిషి అని చెప్పడానికి పవన్ కళ్యాణ్ అనంతపురంలో పోటీ చేస్తే నేను తప్పు కుంటానని పేలవ మాటలు మాట్లాడి అతనిని అతనే తగ్గించుకోవడం. ఈ మాటలు ఇక ఎప్పుడూ అనంత ప్రజలు నాకు ఓట్లు వేయరు అన్న నిర్ణయానికి వచ్చి మాట్లాడినట్లు కాదా..? పాడలేక మద్దెలోడు అన్నట్లు అనంత అభివృద్ధిలో ఏ మాత్రం వేలు పెట్టలేక, చివరికి విగ్రహాల రాజకీయాలు చేస్తూ, కొంతమంది భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి పూనుకోవడం సిగ్గు కాదా..? అందుకే ఇటికైనా ఎంతో అనుభవజ్ఞుడు, వివాదరహితుడు, అందరివాడుగా ఉన్న అనంత వెంకట్రామిరెడ్డి గారితో పోల్చుకొని నీకు నీవే గొప్పవాడివని ఊహి ంచుకోవడం వల్ల నీవు రాజకీయాలలో ముందుకు పోలేవు. జరిగినది, జరుగుతున్నది జరుగుతున్నట్లు, సత్యాలు మాట్లాడి నీవు చేసిన తప్పులను సవరించుకుని సరికొత్త ఆలోచనలతో అనంతలో అడుగుపెడితే మంచిది లేకుంటే నీ భవిష్యత్తు అంధకారమే అని కెవి.రమణ పేర్కొన్నారు.

కేంద్ర బెడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు ఊసెత్తలేదు

- పోలవరం - ఆంధ్రులకు వరం - రైతు నాయకులు టి.సి.నారాయణరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించక పోవడం తీవ్ర అన్యాయము, దారుణము, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు 90 శాతం నిధులతో కేంద్రం నిర్మించాలని చట్టములో తెలియచేసిందన్నారు. కేంద్రం అత్యుత్సాహం తెలియజేస్తూ 100 శాతం పోలవరం ప్రాజె క్టును పూర్తి చేస్తామని తెలియజేశారన్నారు. కేంద్రం చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఏ మాత్రం నిధులు కేటాయించక, ఆంధ్రరాష్ట్రాన్ని అంధకారములో పడేసింది. బహుళార్థక సాధక పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినచో, సాగునీరు, తాగునీరు, విశాఖలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు సమృద్ధిగా నీరు లభించునన్నారు. 194 టిఎంసీల సామర్థ్యమున్న పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి సమృద్ధిగా కరెంటు ఉత్పత్తి ఒనగూరునన్నారు. రాష్ట్రంలో ఉన్న గృహ అవసరాలకు ఉచితంగా కరెంటు సరఫరా చేయవచ్చునన్నారు. రైతులకు వ్యవసాయం కొరకు 24 గంలలు ఉచితముగా కరెంటు సరఫరా చేయవచ్చునన్నారు. ఇతర రాష్ట్రాల కన్నా పరిశ్రమలకు తక్కువ రేటుతో కరెంటు సరఫరా చేస్తే ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటునకు తోడ్పడుతాయన్నారు. నిరుద్యోగ యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభించునన్నారు. భారీ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టునకు కేంద్రం వెంటనే 40వేల కోట్ల రూపాయలు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేసి మాట నిలుపుకోవాలని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ననలను పొందాలని కోరుతున్నామన్నారు. బిజెపి వారు మాట నిలుపుకోని యెడల రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు రైతులు, కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని టి.సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

రాష్ట్రాభివృద్ధికై కేంద్ర బడ్జెట్‌లో పెద్ద పీట

- కేంద్ర బడ్జెట్‌పై జిల్లాలో అవగాహన సదస్సులు - జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి చెందేందుకై కేంద్ర బడ్జెట్‌లో 40వేల కోట్లుకేటాయించి బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి అండగా నిలుస్తోందని, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి బడ్జెట్‌లో పెద్ద పీట వేసినా ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని గతంలో ఇంత బడ్జెట్ ఎప్పుడైనా కేటాయించారా అని ప్రశ్నించారు.

కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్షాలు ఉనికి చాటుకునేందుకే విమ ర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లోరాష్ట్రానికి జరిగిన కేటాయింపులపై నేటి నుంచి 12వ తేది వరకు అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకై సదస్సులు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్య సభ సభ్య లు, ఓబిసి మోర్చ జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ హాజర వుతారన్నారు. విలేకర్ల సమా వేశంలో బిజెపి జిల్లాప్రధాన కార్యదర్శి తోట సూర్య, బిజెపి మహిళా నేతలు గాయత్రి, మల్లేశ్వరి, శాంత కుమార్, జయలక్ష్మి, చంద్రకళ, విశాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

5న కవితారంగం పుస్తకావిష్కరణ

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్పందన అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో కవిగా పేరుపొందిన తూము చర్ల రాజారామ్ రచించిన కవిత్వ విమర్శనా గ్రంథం కవయిత్రుల కవితా రంగం పుస్తకా విష్కరణ సభ స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో 5 ఫిబ్రవరి ఆదివారం ఉదయం 10:20 గంటలకు జరుగుతుంది. 32 మంది కవయి త్రుల కవితా సంపుటాలపై విశ్లేషణ వ్యాసాలతో వెలువుడుతున్న ఈ కవయి త్రుల కవితారంగం పుస్తకావిష్కరణ సభకు సాహిత్యాభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమమును విజయ వంతం చేయవలసిందిగా స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి. చంద్రశేఖర్ శాస్త్రి ఒక ప్రకటనలో తెలియ జేశారు.

పుస్తకావిష్కరణ పోస్టర్

ఏజెంట్లను ఏర్పాటు దిశగా ఎమ్మెల్సీ అభ్యర్థి కమ్మూరు నాగరాజు

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

రాబోవు ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి, నోటిఫికేషన్ ఈ నెల 3వ వారంలో రావచ్చునని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కమ్మూరు నాగరాజు అలియాజ్ బోయ నాగేంద్ర పేర్కొన్నారు. ఎలక్షన్ వచ్చే నెల 15 లేదా 17వ తేదీన జరగడానికి ఎక్కువ అవకాశముందని, కాబట్టి మనకు ఎక్కువ సమయం లేదు కనుక, మీరందరూ ఇది మీ ఎన్నికగా భావించి, ప్రతి మండలంలో మనకోసం పనిచేసి, ఏజెంట్‌గా కూడా వ్యవహ రించడానికి అవసరమైన ఒక 10 మంది వ్యక్తులను గుర్తించి, ఎన్నిక కోసం వారిని సమయత్తం చేయాలనీ విన్నవించుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. ఇలా గుర్తించిన వారిని మండలం వారీగా నాకు పర్సనల్ మెసేజ్ పెట్టాలన్నారు.

గ్రామ సచివాలయాల్లో అందుతున్న పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల్లో అందుతున్న పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ మహిళా పోలీసులతో ముఖాముఖిగా మా ట్లాడుతూ.. వారి దైనందిన విధులు, ప్రజలకు ఎలాంటి సేవలు అందు తు న్నాయో ఆరాతీశారు. ప్రజలకు వారు అందించే సేవలను గురించి ప్రతి గ్రామ సచివాలయ పట్టికలో సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. అస్సార్ బాషా, ఎస్ఐ శ్రీనివాసులు, ఎంపిడిఓ నిర్మలాకుమారి, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, విఆర్ఓ ఎరితాత, మహిళ పోలీసులు హరిత, రాజేశ్వరి, ఎఎన్ఎం శైలజా తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

యూనివర్సిటీ అభివృద్ధికి పూర్వపు విద్యార్థుల సహకారం తీసుకోండి

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ అభివృద్ధికి పూర్వపు విద్యార్థుల సహకారం తీసుకోవాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి సూచించారు. జెఎన్‌టియు సమావేశ మందిరంలో జెఎన్‌టియు ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల పరిశోధన, కార్యకలాపాలను అధ్యాపకులు మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని, ప్రధానంగా విద్యార్థులకు మైనర్స్ డిగ్రీ, ఆనర్స్ డిగ్రీపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. దీంతోపాటు ప్రతి విద్యార్థి ఇంటర్న్‌షిప్ చేసేలా ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని, విద్యార్థులకు ప్రతి విషయాన్ని తెలియజేసేందుకై వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. సమావేశంలో విసి రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ శశిధర్‌తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత పలువురు డైరెక్టర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు అధికారులతో సమావేశమైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాం

- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి02ప్రభాతవార్త:

అనంత జిల్లాలోని రైతుల సమస్యలను రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎప్పటికి అప్పుడు పరిష్కరించడం జరుగుతుందని వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ అధ్యక్షతన అధికారులు జీవన రేఖపై రైతులతో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ హాజరై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన రేఖ కార్యక్రమం ద్వారా నిస్సహాయులైన రైతుల్లో చైతన్యం కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయశాఖలో భాగమైనా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల సమ స్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులకు సరైన సమ యంలో సాంకేతిక సలహాలు అందిస్తుండంతో వాటి ద్వారా వారు అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. సకాలంలో పంట రుణాలు చెల్లించే రైతుల కు ప్రభుత్వ ప్రోత్సాహం, వైఎస్సాఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు అందిస్తున్నామన్నారు. రైతులపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా వైఎస్సా ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా రైతులందరి తరుపున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. పంట నష్ట పరిహారంసకాంలో చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకట రాముడు, ఏఈఓలు ప్రసాద్, మురళికృష్ణ, విహెచ్ఏ భువనేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

జీవన రేఖ పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు

సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశ్యం - మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

సాంకేతికతను రైతులకు అందించడమే పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమని మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని శింగనమల, గోవిందరావు పేట గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాలామె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రక్షణ పంటలుగా జొన్న, ఎర్రపంటలుగా ఆముదం పంటలు వేయడం వల్ల పంటకు తెగుళ్లు, పురుగులు రాకుండా ఉంటాయన్నారు. పెట్టుబడి లేకుండా వ్యవసాయం చేయడం, కొందరు భావిస్తుంటారని, జీరో బేస్డ్ వ్యవసాయం అంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి రాబట్టడం అన్నారు. దాని కోసం సాంప్రదాయ పద్ధతులు పాటించడం, రసాయణం మందులు తగ్గించడం, ఏదైనా ఒక పంట సాగు చేసే సమయంలో అంతర్ పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దిగుబడిలో వృథా తగ్గించడం, వ్యర్థాల ను ఉపయోగించుకుని వీలైనంత వరకు ప్రయోజనం సాదించా లన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పవన్‌కుమార్, రాజేశ్వరి, నవీన్, ఆదినారాయణ, జయలక్ష్మి, సంధ్య రాణి, రాజారెడ్డి, భార్గవి, అమరేష్, అఖిల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ

రైతులకు సూచనలు ఇస్తున్న ఏఓ చిన్నమ్మ

బడ్జెట్‌లో మైనార్టీల విద్యా పథకానికి కేటాయింపుల్లో భారీ కోత

- నమూనాలను రేడియో స్టేషన్ దగ్గర దగ్ధం

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

బడ్జెట్‌లో మైనార్టీల విద్యా పథకానికి కేటాయింపుల్లో భారీ కోత విధించి ందని ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ విడుదల చేఇసన నమూనాను రేడియో స్టేషణ్ దగ్గర దగ్ధం చేయడం జరనిగింది. మదరసాలు, మైనార్టీలకు విద్యా పథకానికి కేటాయింపుల్లో భారీ కోత విధిం చింది కేంద్ర ప్రభుత్వం అన్నారు. పిల్లల విద్యపై ఆందోళనను పెంచుతుందని బాలల హక్కుల కేంద్ర క్రేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు విద్య నుంచి దూరం చేడయానికి కుట్ర పన్నిందని అందువల్లే కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీలకు కోత విధించింది. ఇప్పటికైనా అధికారుల్లో ఉన్న వైసీపీ ప్రతిపక్షం లో ఉన్న టిడిపి మైనార్టీలకు విడుదల చేసిన బడ్జెట్‌పై స్పందించాలని లేని పక్షంలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వలి, ముస్కిన్, నగర అధ్యక్ష, కార్యదర్శిలు మసూద్, ఇర్ఫాన్ జిల్లా నాయకులు బాబు, గఫూర్, శర్మాస్, సాధిక్ మొదలగు వారు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న మైనార్టీ నాయకులు

చీరలను పంపిణీ చేసిన లావనూరు దంపతులు

పామిడి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త

జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి దం పతులు గురువారం గ్రామపం చాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మి కులకు చీరలను పంపిణీ చేశారు. గతనెల 26న కోగటం గార్డెన్స్‌లో లావ నూరు శోభామధుసూదన్‌రెడ్డి లావ నూరు మధుసూ దన్‌రెడ్డి కుమార్తె శ్రావ ణి అనీల్‌కుమార్‌రెడ్డిల వారి వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం అందరికీ తెలిసిందే. లావనూరు వారి ఇంటి వివాహమహోత్సవం జరిగిన అనంతరం నిరుపేదలకు సహాయం చేయటం ఆనవాయితీ వస్తు ందని అందువల్ల నూతన వధూవరులు శ్రావణి, అనీల్‌కు మార్‌రెడ్డిల చేత చీరల పంపిణీ చేయించామని లావనూరు శోభా మధుసూదన్‌రెడ్డి, లావనూరు మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు. చీరలను అంద జేయటం మాకు ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేసిన పారిశుద్ధ్య మహిళా కార్మికులు ఎల్లప్పుడూ నూతన వధూవరులు శ్రావణి, అనీల్ కుమార్ రెడ్డిలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన పోలీసులు - శింగనమల ఎస్ఐ శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కుటుంబ కలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది శింగనమల చెరు వులో దూకి ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళను శింగనమల పోలీసులు కాపాడినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం విద్యా నగర్‌కు చెందిన ఓ మహిళ గురువారం శింగనమల చెరువుకు చేరుకుని తన భర్తకు వీడియో కాల్ చేసి చెరువులో దూకి చనిపోతున్నట్లు తెలిపింది. వెంటనే ఆమె భర్త డయ ల్ 100కి సమాచారం పంపారు. శింగమల ఎస్ఐ శ్రీనివాసులు స్పందించి తమ కానిస్టేబుళ్లు ఇక్బాల్ బాషా, ఆరిఫ్‌లను హుటాహుటిన చెరువు వద్దకు పంపి ఆమెను రక్షించారు. అనంతరం భర్తను పిలిపించి కౌన్సిలింగ్ అనంతరం ఆమెను అప్పగించారు. ఈ సందర్భంగా శింగనమల పోలీసులను ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

ఎస్ఐ శ్రీనివాసులు

ఎస్సీ, ఎస్టీలకు జగనన్న ఇల్లు కేటాయింపుల్లో అన్యాయం

- పేదల పేరుతో ఉన్నోళ్లకే ఇచ్చారు : సాకే హరి

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

నిలువ నీడలేని ఎస్సీ, ఎస్టీలకు జగన్న ఇల్లు మంజూరులో తీవ్ర మైన అన్యాయం చేశారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్య క్షులు సాకే హరి పేర్కొ న్నా రు. గురువారం అనంతపురం తహశీ ల్దారు శ్రీధర్ మూర్తిని కారా ర్యుల యంలో జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు నరానికి జీవనోపాధికి వలస వచ్చారన్నారు. పదుల సంవత్స రాలుగా నివశిస్తున్న వారికి సొంతిల్లు కరువైం దన్నారు. వామపక్ష పార్టీల పుణ్యమా చివరి ప్రాంతాల్లో కొట్టాలు వేసుకుని ఊపిరి పీల్చుకుని జీవిస్తున్నారని తెలి పారు. పేదల సొంతింటి కళ నెరవేరుస్తామని జగనన్న ఇళ్లు లక్షలాదిగా ప్రార ంభించారు. అందులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత తక్కువగా కేటాయిచారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు మన్నల శివయ్య, రేకల కుంట రామాంజినేయులు, వరికూటి కాటమయ్య, రామకృష్ణ, గణష్‌నా యక్, జ్వాలాపురం పెద్దిరాజు, ప్రతాప్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశానికి హజరైన తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి,వైకాపా నేతలు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయితీ వైకాపా సీనియర్ నాయకులు గొల్లపల్లి నరసింహరెడ్డి కురుకుంట గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తోపు దుర్తి రాజశేఖర్‌రెడ్డితో పాటు ఏడి సిసి బ్యాంక్ డైరెక్టర్ జనా ర్దన్‌రెడ్డి, శీలక ఆదినారాయణ రెడ్డి, రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, రాప్తాడు నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుంచి వైకాపా నేతలు, వివిధ పార్టీల నాయకులు హాజరై గొల్లపల్లి నరసింహరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి,వైకాపా నేతలు

పిఎస్‌ఓలు ఫిజికల్ పిట్ నెస్‌తోపాటు మానసికంగా ధృఢత్వం కలిగి ఉండాలి - ఏఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు

మాట్లాడుతున్న ఏఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు

కార్యక్రమంలో పాల్గొన్న పిఎస్‌ఓలు

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఏఆర్ విభాగం అధికారులు పిఎస్‌ఓలతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పిఎస్‌ఓల (గన్‌మెన్ల) ముఖాముఖిగా మాట్లాడారు. మానసికంగా ఫిట్‌నెస్ కలిగి ఉన్నారా లేదా అనే కోణంలో ఆరా తీసి ప్రతి ఒక్కరి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవేని వ్యక్తిగత సమస్యలు, జబ్బులతో బాధపడుతుంటే ఎప

రుద్రంపేట పంచాయితీకి సురక్షిత తాగునీరు అందిస్తాం

పంచాయితీని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం రూరల్,ఫిబ్రవరి02ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో నివాసించే ప్రజలందరికి సురక్షిత తాగునీరు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతు న్నామని అదే విధంగా పంచాయితీని అన్నీ విధాలుగా ఎంతో అభి వృద్ధి చేస్తున్నామని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలి పారు. గురు వారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని డిప్యూటి మేయర్ కోగటం విజయ భాస్కర్‌రెడ్డి,సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, మండల,స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందు తున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను, వృద్దులను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావ డం జరిగింది.

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా అర్హత్తే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుం డంతో ప్రతి పక్ష పార్టీలు ఓర్వలేకపోతూ ప్రభుత్వంపై, సిఎం జగన్‌పై ఆవా కులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.ఎన్ని కుట్రలు చేసినా ప్రజా క్షేత్రంలో అందరినీ ధైర్యంగా ఎదుర్కోంటామన్నారు. సంక్షే మం అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ముందుకు సాగుతు న్నామన్నారు. గడప గడప లో కొన్ని సమ స్యలు తమ దృష్టికి రావడం రుగుతున్న యని తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హా మి ఇచ్చామన్నారు.పేద ప్రజల సంక్షేమం కో సం ఆలోచించేప్రభుత్వం తమదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి చంద్రకుమార్, వైఎస్ ఎంపిపిబాలాజీ, ఉపసర్పంచ్ నరేంద్రరెడ్డి, ఎంపి టిసిలు మహబూబ్‌బీ, నారాయణమ్మ, వైకాపా నాయకులు ఎంఎస్ఎస్ సాది క్, పురుషోత్తం, మాజీ సర్పంచ్ కుళ్లాయప్ప, వెంకటేష్ నాయక్, విజయ్, కొండడ, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, లక్ష్మినారాయణ, సంజీవులు, నాగరా జు, వెంకటరాముడు, ఓబుళపతి, అధికారులుఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, వెంకటస్వామి, శ్రీవాసులురెడ్డి, అంజినేయులు, నల్లప్ప, పంచాయితీ కార్య దర్శి నరసింహారెడ్డి, స్థానికనాయకులు, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యు లు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు..!

- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

- కూడేరు సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులం దరికీ సంక్షేమ ఫలాలు అందు తున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మం డల కేంద్రం సచివాల యం-2 పరిధిలో గరువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగగా వారు పాల్గొన్నారు. స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు, వైసీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన వారు గడిచిన మూడున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరుపై ఆరా తీసి వ్యక్తిగతంగా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించే బ్రోచర్లను పంపిణీ చేసి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గత టీడీపీ ప్రభుత్వం దోచుకో..దాచుకో అన్న చందంగా పాలన సాగిస్తే జగన్మోహన్‌రెడ్డి ఎక్క డా అవినీతికి తావులేకుండా సచివాలయ, వాలంటీర్ వ్య వస్థ ద్వారా లబ్దిదారులకు నేరుగా ప్రయోజనాన్ని చేకూరుస్తోందన్నారు. నాడు-నేడు కింద పాఠశా లలు, వైద్యశాలలు నేడు కార్పొరేట్‌కు మంచి వసతు లతో తీర్చిది ద్దబడ్డాయన్నారు. సంక్షేమ, అభివృద్ధి నిరాటంకంగా కొనసా గడానికి జగన్మోహన్‌రెడ్డిను మరొకమారు ఆశీర్వదించాలని కోరారు.

బ్రోచర్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

2024 ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి

- మా నమ్మకం.. నువ్వే జగన్ - సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లు, గృహ సారధులతో సమావేశం - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

2024 ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. గురువారం పట్టణం లో ని వంశీ కళ్యాణ మండపంలో పెనుకొండ పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలెంటీర్లు, గృహ సారధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నారు. కుల మతాలకతీతంగా సంక్షేమ ఫలాలను అమ లు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, జడ్పిటిసి శ్రీరాములు, కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్, ఎంపిడిఓ శివశంకరప్ప, వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, మండల పార్టీ కన్వీనర్ నాగ లూ రుబాబు, పట్టణ కన్వీనర్ నర్సింహుల, నాయకులు జయశంకర్‌రెడ్డి, పొగా కు రామచంద్ర, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్ సిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లు, గృహ సారధులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ

: హాజరైన సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లు, గృహ సారధులు

నేటి నుంచి శ్రీశైలం పాదయాత్ర

- టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

నేటి నుంచి శ్రీశైలం పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కులు గుంతకల్లు నియోజకవర్గ పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి తెలిపారు. అనంత పురం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాటా ్లడుతూ.. అనంతపురం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తు న్నానన్నారు. అందులో భాగంగా శుక్రవారం తపో వనం శివాలయంలో ఇరుముడి కార్యక్రమం అనంతరం ఎనిమిది గంటలకు బయల్దే ంనున్నట్లు తెలిపారు. ఏడు అడుగుల శివలింగం, స్వామి వారి పటంకి పూజా కార్యక్రమాలు పాలాభిషేకం భక్తుల నడుమ నిర్వహిస్తూ ఆధ్యాత్మిక యాత్ర చేస్తున్నామన్నారు. నాలుగవ తారీకు పామిడి పట్టణం మీదుగా ఐద వ తారీకు గుత్తి పట్టణం మీదుగా వెళ్లనున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న వారికి అన్ని వసతులు కల్పిస్తూ భోజనం త్రాగటానికి మినరల్ వాటర్ తిరిగి రావటానికి వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. గత మూడు సంవత్సరాలుగా జీవానందరెడ్డి శివమాల దీక్ష తీసుకున్న విషయం విధితమే.

టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

పివికెకె ఐటీ ఎంబిఏలో ఘనంగా స్వాగతోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం, రుద్రం పేటలోని పివికెకె ఐటి ఎంబిఏ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఘనంగా స్వగతో త్సవం కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సంద ర్భంగా పివికెకె ఐటి వైస్ ప్రిన్సిపాల్ , ఎంబిఏ విభాగా ధిపతి డా.రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. పాత, కొత్త విద్యార్థుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించడంలో ఫ్రెషర్స్‌డే వేడుకలు ఎంతగానో ఉపయో గపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, పివికెకె ఐటి ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డిప్లమో ప్రిన్సిపాల్ వైభవ్, ఏఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డా.రాఘవేంద్ర ప్రసాద్

నారా లోకేష్‌తో అడుగులు వేసిన అనంత టీడీపీ నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో

చిత్తూరు జిల్లాలో పలమ నేరు నియోజకవర్గ ంలో యువనేత తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా గుం ్రవారం ఆయనతో పాటు పాద యా త్రలో తెలుగు దేశం పార్టీ అనం తపు రం నేతలు రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్, మాజీ కాపు కార్పోరే షన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ కృష్ణకు మార్, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంఠబాబు, నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మార్కెట్ శ్రీధర్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ దేరంగుల వెంకటాద్రి, సునీల్ రాయల్, అనిల్‌నా యుడు, అబ్దుల్ ఆయన పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. లోకేష్ బాబు పాదయాత్ర సంపూర్ణంగా జరగాలని భగవంతుని వేడుకుంటూ ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనకు అంతులే కుండా పోయిందని అని పాలన అంతమొందించాలంటే ఈ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు కొనియాడారు.

పాదయాత్రలో పాల్గొన్న అనంత టీడీపీనేతలు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మున్సిపాలిటీలోని 4వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి గురువారం భూమి పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి తమ వార్డుల్లోని పలు వీధుల్లో సిమెంట్‌రోడ్లు, డ్రైన్ నిర్మాణాలు కావాలని కోరడంతో వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిం చినందుకు కౌన్సి లర్‌కు ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, గంగాదేవి, కౌన్సి లర్లు ఇస్మాయిల్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

పశువుల అంబులెన్స్‌ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండలపరిధిలోని మైలా పురం గ్రామంలో గురువారం పశువుల అంబులెన్స్‌ను ప్రభు త్వ విప్ కాపు రామ చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం ప్రతి ఒక్క పశువుకు ఆధార్‌కార్డు నమోదు చేసి, అత్యవసర సేవలకు 1962 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయగలిగితే రైతు ఇంటి వద్దకే అంబులెన్స్ వచ్చి అత్య వసర చికిత్స కోసం ఒక స్థానం నుంచి మరోస్థానం వరకు ఉచితంగా తరలించ బడునని వారు తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. బొమ్మనహాల్-కణేకల్లు రెండు మండలాలకు కలిపి అంబులె న్స్ ఏర్పాటు చేశారని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువులను ప్రమాదాల నుంచి కాపాడు కోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో వారితోపాటు వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గోపాల మిత్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పశువుల అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

తెలుగు దేం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయండి - నారా చంద్రబాబునాయుడు

చంద్రబాబ కి పుష్పగు చ్ఛాలు అందజేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

చంద్రబాబునాయుడుతో బేటి అయిన ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

వన్‌టూ వన్ కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో శింగనమలనియోజకవర్గ ద్వీసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు బేటి అయ్యారు. ఈసందర్భంగా రానున్న ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం కోటపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడానికి అన్ని విధాలా సమాయత్తం కావాలని వారికి సూచించారు.

ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొ న్నారు. గురు వారం మండలంలోని దుగ్గపల్లి గ్రామంలో గడడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు వైకాపా నాయ కులు ఘనంగా స్వాగతం పలికారు. ముందు గా ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ఎ ్టర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఎంతో దృఢసంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాల వారికి అందుతున్నాయో ఏమాత్రం చెందుతున్నాయో అన్న వాటిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు అయిన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగనన్నపై నమ్మకం కుదిరిం చుకుంటూ అభివృద్ధి దృష్టిలో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచం ద్రారెడ్డి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి గంగాదేవి, సర్పంచులు కవిత, రామాంజు లరెడ్డి, వైకాపా నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పురుషోత్తంనాయుడు, నాగలింగేశ్వర్‌రెడ్డి, బాలవెం కట్‌రెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నూతన వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలతో మమేకమైనందుకు వారభి గడపగడపకు మన ప్రభుత్వం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజలతో మమేకమై వారి సమస్య లను తీర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందని కదిరి ఎమ్మెల్యే డా.పివిసి ద్దారెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా గురువారం మున్సిపాలిటీలోని రెవె న్యూ కాలనీ, ఆడపాల వీధి ఒకటో సచివాలయం, 4వ వార్డు పరిధిలోని వేమారెడ్డి సర్కిల్, ఫైర్ స్టేషన్‌లలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు, స్థానికప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి, మంగళహారతులతో ఘన స్వాగతం పలికా రు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి అంది స్తు న్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులలో గల సమ స్యలను తెలుసుకుని పరిష్కరించ దగ్గ సమస్యలను అక్కడికక్కడే పరిష్క రించారు. ఈ క్రమంలో ప్రజలు ఇంటి పట్టాలను ఇప్పించాలని కోరగా సంబ ంధిత విఆర్‌ఓలను మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మి ంచాలని కోరగా మున్సిపల్ ఇంజినీర్‌తో మాట్లాడి ఎస్టిమేట్లు సిద్దం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడు తూ.. నాల్గవ వార్డు కౌన్సిలర్ కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడఎ ్గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తున్నామ న్నా ను. ముఖ్యమంత్రి జగన్ సంక్ష మం, అభివృద్ధిని సరిసమానం గా ముందుకు తీసుకెళ్తున్నార న్నారు. గతంలో ఏ ప్రభుత్వంకూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఉద్దే శ్యంతో మూడు రాజధానుల బిల్లును ప్రవేశ పెట్టారని వీటిన ఇకొన్ని దుష్ట శక్తులు అడ్డుకుంటున్నాయని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటన్ని టినీ అధిగమించి రాబోయే రోజుల్లో మరిన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ నరసింహారెడ్డి, పంచాయితీ కార్యదర్శి కౌన్సిలర్లు కాశిం, షబ్బీర్, కన్వీనర్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ధ్యేయం - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన పాద యాత్ర గురువారం ఏడవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండ ల్కంలోని కండ్లగూడూరు, రామరాజుపల్లి, రాంపురం గ్రామాల్లో ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.

జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిసూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అర్హులందరికి ఇలాంటి సంక్షేమ పథకాలు అందాలన్నా వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో తాడిపత్రి మార్కెట్ యార్డుచైర్మన్ హరినా థ్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనా రాయణరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ శరభారెడ్డి, జిల్లా అధికా రప్రతినిధి పాశం రంగస్వా మి, పార్లమెంట్‌యూత్ ప్రధాన కార్య దర్శి లక్కు రామచం ద్రారెడ్డి, జెడ్‌పి టిసి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు యాపార్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చితం బరరెడ్డి, బిసి నాయకులు వెంకట స్వామిగౌడ్, ప్రకాష్‌రెడ్డి, మధురెడ్డి, పూల సాంబశివుడు, లక్షుం పల్లి రాంభూపాల్‌రెడ్డి, హరి, పుట్లూరు సూర్యనారాయణరెడ్డి, గుత్తి అనంతపురం విశ్వనాథరెడ్డి, గోవర్ధ న్‌రెడ్డి, కాసేపల్లి రామకృ ష్ణారెడ్డి, యువ నాయకులు గూడూరు అజయ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి మీడియా నియోజక వర్గం కార్యదర్శి బ్రహ్మరెడ్డి, శేషారెడ్డి, చిన్నవడుగూరు క్రిష్ణారెడ్డి, మధు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పోలీసు సిబ్బంది పనితీరు, శాంతి భద్రతలపై సమీక్ష

- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, నేరాలు శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పేర్కొ న్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని శింగనమల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరనిసరాలు, లాకప్‌గది, కంప్యూటర్‌గది, రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీ లించారు. ముఖ్యమైన కేసుల దర్యాప్తు స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైం రికార్డులను సమీక్షించారు. పోలీస్‌స్టే షన్‌లో కమ్యు నికేషణ్ వ్యవస్థ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆయన పోలీసులతో మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్‌లో జనరల్ డైరీని ఎస్ఐ రాయాలని, సిసిటిఎన్ఎస్‌లో సిసి మెంబర్లు, కేసుల డిస్పోజల్ తదితర వివ రాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. సైబర్ కోర్టుల్లో తరచూ లాగిన్ అయి ఏవైనా సైబర్ నేరాకలు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి బాల్య వివాహాలపై అవగాహన తీసుకురా వాలన్నారు. మిస్సింగ్ కేసులు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, సైబర్ నేరాలు, అక్రమ నాటు సారా తయారీ, విక్రయా లపై అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపాల న్నారు. పోలీస్‌సే ్టషన్‌లోకి వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహ రించా లని, చట్టపరిధిలో వారికి పరిష్కారం చూపాల న్నారు. సిబ్బంది క్రమ శిక్షణ రహితంగా వ్యవ హరిస్తే చర్యలు తీసుకు ంటామన్నారు. ఆయనతోపాటు సిఐ అస్సార్‌బాషా, ఎస్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఐ చిదంబరప్ప, పోలీసులు తదితరులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

లాకప్ గదిని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి - దిశ యాప్‌ను అమ్మాయిలు ఉపయోగించుకవోఆలి - దిశ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు - శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిద్దాం : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఈ కుళ్లాయిస్వామి, జి.చిరంజీవి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో ఏఐఎ